క్లుప్తంగా

నేడు 'మరపురాని మాస్టారు.. మా సారు' పుస్తకావిష్కరణ

కోదాడఅర్బన్ : కేఆర్ఆర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, ఆంగ్ల అధ్యాపకుడు స్వర్గీయ కొండపల్లి రామానుజరావు స్మృత్యర్థం రాసిన 'మరుపురాని మాస్టారు.. మా సారు' అనే పుస్తకాన్ని కోదాడలోని మేళ్లచెర్వు కాశీనాథం, నాగరత్నమ్మ ఫంక్షన్ హాల్లో ఆదివారం సాయంత్రం ఆవిష్కరించనున్నట్లు ఆయన కుమారులు కొండపల్లి శేషప్రసాద్, కొండపల్లి శారదాప్రసాద్‌లు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరి శంకర్ హాజరు కానున్నట్లు తెలిపారు.

నేడు అవగాహన సదస్సు

కోదాడఅర్బన్ : పోటీ పరీక్షలకు (గ్రూప్స్) ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఆదివారం కోదాడలోని ఎస్‌వీ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు అనంతారపు కృష్ణయ్య తెలిపారు. ఈ సదస్సులో విద్యావేత్తలు మంత్రిప్రగడ భరతరావు, డాక్టర్ అందె సత్యం, మోటివేషనల్ స్పీకర్, రచయిత, దర్శకులు కార్తికేయ శక్తిధర్, బొబ్బిలి రామకృష్ణారెడ్డి తదితరులు హాజరై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కనకదుర్గ ఆలయంలో శాకంబరి ఉత్సవాలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శాకంబరి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. కాగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పూజారులు రంగ భట్టాచార్యులు, కౌన్సిలర్లు గుండా ఫణికుమారి, డి.మంగమ్మ, ఎం.రామ్‌గోపి, ఎడ్ల విజయ్, కొట్టు రాము, నాయకులు దొంతిరెడ్డి పద్మ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయటి పిల్లలపై సర్వే

నడిగూడెం : మండల పరిధిలోని ఎకలాస్‌ఖాన్ పేట తండాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం బడి బయట ఉన్న విద్యార్థుల కోసం సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా తెల్లబల్లి స్కూల్ కాంప్లెక్స్ సీఆర్పీ నందిగామ రామారావు ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 18వరకు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ కోటేశ్వరరావు

కోదాడ : పట్టణంలోని గోపిరెడ్డినగర్‌లో మినరల్ ఫండ్ నుంచి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందించిన రూ.5 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణాచారి, చల్లా శ్రీనివాస్, నాగిరెడ్డి, గురువారెడ్డి, వెంకన్న, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం వితరణ

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా శనివారం విద్యార్థులకు ఎస్‌కే సుల్తాన్‌బీ అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, సబీయా, శ్రీనివాస్, యాదగిరి తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న అర్జున్ దంపతులు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన తాళ్లపాక అర్జున్– మౌనిక దంపతుల కుమారుడు గుణసందేశ్ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాలంపల్లి సుధాకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తాళ్లపాక బాబు, జీవరత్నం, కేరి, తాళ్లపాక కిరణ్, నరేష్, నాగరాజు, ఉదయ్ పాల్గొన్నారు.

వెదజల్లే వరి సాగు.. ఎంతో బాగు

- మిగులుతున్న పెట్టుబడులు
- ఆశాజనకంగా దిగుబడులు
- మొగ్గుచూపుతున్న రైతులు



నడిగూడెం వద్ద విత్తనాలు వెదజల్లుతున్న రైతు



రత్నవరం వద్ద వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన వరిపొలం

నడిగూడెం : వ్యవసాయంలో కాలానుగుణంగా విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. దీంతో కూలీల కొరత ఏర్పడుతోంది. అంతేకాకుండా పెట్టుబడులు కూడా విపరీతంగా పెరగడంతో రైతులు నూతన పద్ధతులను పాటిస్తున్నారు. నారు పోసి నాటు పెట్టే విధానానికి స్వస్తి పలికి వెదజల్లడం, డ్రమ్ సీడర్ పద్ధతులకు అవలంబిస్తున్నారు. దీంతో తక్కువ సమయంలో అధిక పంట దిగుబడి పొందుతున్నారు.

10 వేల ఎకరాల్లో..

మండల పరిధిలోని నాగార్జునసాగర్ కాలువ పరిధిలోని కొమరబండ, కొత్తగూడెం, పాలారం మేజరు కాల్వల కింద గల చాకిరాల, రామాపురం, ఎకలాస్ ఖాన్‌పేట, తెల్లబల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం గ్రామాలతో పాటు నాన్ ఆయకట్టు గ్రామాలైన నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, కాగిత రామచంద్రాపురం, నారాయణపురం గ్రామాల్లో బోర్లు, బావులు, చెరువులు, ఎత్తిపోతల పథకాల కింద ప్రస్తుత యాసంగి సీజన్‌లో దాదాపు 10 ఎకరాలకు పైగా వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేపట్టారు. దాదాపు 200 ఎకరాలలో డ్రమ్‌సీడర్ పద్ధతి, ఎనిమిది వేల ఎకరాల్లో నాటు వేసే పద్ధతిలో వరి సాగు చేపట్టారు.

10 ఏళ్లుగా వెదజల్లుతున్నాను



నాకు ఉన్న వ్యవసాయ భూమిలో గత 10 సంవత్సరాలుగా వరి విత్తనాలను వెదజల్లే పద్ధతిలోనే సాగు చేస్తున్నాను. ఈ విధానంలో నారుమడి యాజమాన్యం ఖర్చులు, నాటు కూలీల ఖర్చులు మిగులుతున్నాయి. దిగుబడి సాధారణం కన్నా రెండు బస్తాలు అధికంగా వస్తోంది.

– తాళ్లూరి వెంకటేశ్వర్లు, రైతు, సిరిపురం

మా గ్రామంలో 30 శాతం..



నాకున్న ఎనిమిది ఎకరాలలో గత 10 ఏళ్లుగా వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తున్నాను. ఈ విధానంలో పెట్టుబడులు చాలా తక్కువ. పంట దిగుబడి కూడా ఆశాజనకంగా వస్తోంది. మా గ్రామంలో 30 శాతం ఈ పద్ధతినే అవలంబిస్తున్నారు.

– చిలకల రామ్మూర్తి, సిరిపురం

పెట్టుబడులు తగ్గుతాయి



వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తే చాలావరకు పెట్టుబడులు తగ్గుతాయి. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో కూలీల కొరత ఉంది. దీంతో ఈ విధానంలో సాగు చేస్తే మేలు. అదేవిధంగా ఈ పద్ధతిని పాటించే రైతులకు సాగు నీరు ఆదా అవుతుంది. పంట దిగుబడులు కూడా ఆశాజనకంగా వస్తాయి.

– ఎం.రాజగోపాలరావు, వ్యవసాయాధికారి నడిగూడెం

ఇళ్ల పట్టాలివ్వాలని గుడిబండ ప్రజల ధర్నా



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గుడిబండ గ్రామ ప్రజలు

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గతంలో ప్రభుత్వం సేకరించిన స్థలంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట గుడిబండ ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. 2007లో ఇందిరమ్మ ఆదర్శ గ్రామం కింద గ్రామంలో ఇళ్లు లేని 341 మంది నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వారికి సర్వే నెంబర్ 120, 429లో 11 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం 2014లో కేటాయించినట్లు తెలిపారు. కానీ పలు కారణాలతో పంపిణీ నిలిచిపోయిందని చెప్పారు. ఆ లోపు టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మిస్తామని అధికారుల చెప్పినట్లు తెలిపారు. అవి నిర్మించకపోగా ఉన్న స్థలంలో కొంత పీపీవీకి మరి కొంత క్రీడా ప్రాంగణానికి, పలు అవసరాలకు ప్రభుత్వం వాడుకుందని అన్నారు. సుమారు 7 ఎకరాల స్థలం మిగిలి ఉందని ఇప్పటికైనా ఆ స్థలాన్ని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డీఏఓ దేవకరణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలతిరిపి నాగయ్య, ప్రేమ్‌చంద్, జానిమియా, రాందాస్, దుర్గా, రామకృష్ణారెడ్డి, రవి, రాజారావు, మరియమ్మ, సావిత్రి, నాగరాజు, నరేష్, సాయి తదితరులు ఉన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : మన ఊరు– మన బడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అధికారులను కోరారు. నడిగూడెం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్, హెచ్‌ఎం కనకతార, ఎండీ.అఫ్జల్, ఉన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ : రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధిలోని మెప్మా ఆర్పీల సమావేశం పాత ఎంపీపీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. పట్టణంలో మహిళా సంఘాల అభివృద్ధికి పాటుపడుతున్న ఆర్పీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆర్పీలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, గుండెల సూర్యనారాయణ, కోట మధు, మేదర లలిత, ఖదీర్, కందుల చంద్రశేఖర్, మైసా రమేష్, నాయకులు వెంపటి మధు, శ్రీనివాస్, ఖాజామోయినొద్దీన్, సూర్యారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రం నాగిరెడ్డి మృతి బాధాకరం

మునగాల : మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఎర్రం రామకృష్ణారెడ్డి తండ్రి నాగిరెడ్డి శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.. నాగిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాగిరెడ్డి మృతి బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, పార్టీ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఎలక నరేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద రెడ్డి, వెంకటరెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వమే దేశానికి శ్రీరామరక్ష : ఎమ్మెల్యే



హుజూర్‌నగర్: పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రానికి, దేశానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి కేటీఆర్ పర్యటన, బహిరంగ సభను విజయవంతం చేసిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభివృద్ధిలో పోటీ పడకుండా అసత్యాల ప్రచారంలో మునిగితేలుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనను సొంత పార్టీ వారు కూడా నమ్మడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్ గౌడ్, ముగెం గోపిరెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత..

చింతలపాలెం మండలం కిష్టాపురంనకు చెందిన షేక్ సైదాబీకి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ 1.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే సైదిరెడ్డి అందజేశారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లికి చెందిన పలువురు నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ సువార్త సైదులు, వార్డు సభ్యుడు నకరికంటి సైదులుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండెం శ్రీనివాస్ గౌడ్, కడియం వెంకటరెడ్డి, కృష్ణా నాయక్, కుక్కడపు గురవయ్య గౌడ్, సీహెచ్.సైదులు, వీటీ, పి.వీరయ్యగౌడ్, పి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు క్రీడాకారుల సన్మానం

పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను సైదిరెడ్డి నియోజకవర్గ క్రీడా సమైక్య బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయం అందిస్తానని అన్నారు. హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో ఇండోర్ స్టేడియం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమైక్య సభ్యులు, క్రీడాకారులు ఎం.నాగిరెడ్డి, ఏ.గంగరాజు, పీఈటీలు బ్రహ్మారెడ్డి, ప్రదీప్, ఏ.సతీష్, రమేష్, క్రాంతి, సైదిరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో ఎమ్మెల్యే సైదిరెడ్డి పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈఓ కొండారెడ్డి, అర్చకులు ధనుంజయశర్మ, విష్ణువర్ధన్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యధిక కార్యకర్తలున్న పార్టీ బీజేపీ

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి



హుజూర్‌నగర్ : జ్యోతిప్రజ్వలన చేస్తున్న బీజేపీ నాయకులు



కోదాడలో జేపీ నడ్డా ప్రసంగాన్ని వింటున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

హుజూర్‌నగర్ : దేశంలోనే అత్యధిక కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో బీజేపీ బూత్ కమిటీ సభ్యుల వర్చువల్ సమ్మేళనం నిర్వహించారు. ఈ వర్చువల్ సమావేశంలో బీజేపీ జేపీ నడ్డా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అవినీతి పాలనను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పాలక్ దాసరి మల్లేశం, ప్రభారీ కర్నాటి దనుంజయ, అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, జిల్లా, మండల పదాధికారులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, బూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : బీజేపీ పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్లో బూత్ కమిటీల వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొని కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భాగ్యారెడ్డి మాట్లాడారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాలని సూచించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ చాడ శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, సీనియర్ నాయకులు నూనె సులోచన, కృష్ణయ్య, శ్రీనివాసరావు, యాదా రమేష్, సాతులూరి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచాలి

కోదాడఅర్బన్ : అల్యూమినియం ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన అల్యూమినియం వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శేషు, అధ్యక్షుడిగా ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా లింగమూర్తి, సహాయ కార్యదర్శిగా దుర్గభాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముత్యాలు, గౌరవ అధ్యక్షుడిగా వెంకటనారాయణ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ముత్యాలు, శ్రీనివాస్, ప్రసాద్, శేషు, జానీ దుర్గ, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి గోపిరెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందుందన్నారు. నాయకులు బాణోతు నాగేశ్వరరావు, సామినేని శ్రీనివాసరావు, శౌరి, సాదు బ్రహ్మానందం, నాయకులు శైలజ, శ్రీకళ, నరేష్, శ్రీనివాసరావు, మీరాజుద్దీన్, వెంకన్న, కోటయ్య పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్‌ల నియామకం



పిడమర్తి వెంకట్రావ్



సూరిబాబు

కోదాడరూరల్ : ఎమ్మార్పీఎస్ కోదాడ మండల ఇన్‌చార్జ్‌గా పిడమర్తి వెంకట్రావ్, కో ఇన్‌చార్జ్‌గా పోలంపల్లి నరేష్‌లను శనివారం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏబీసీడీ వర్గీకరణకై పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో కోటేష్, కర్ల విజయరావు, ఎస్‌కె.మౌలానా, నాగేశ్వరావు, రాజారావు, వెంకట్రావ్, ఏసోబు తదితరులు ఉన్నారు.

చిలుకూరు ఇన్‌చార్జ్‌గా సూరిబాబు

చిలుకూరు : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చిలుకూరు మండల ఇన్‌చార్జ్‌గా చిలుకూరు గ్రామానికి చెందిన మల్లేపంగు సూరిబాబు నియామకమయ్యారు. ఈమేరకు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ బొజ్జా సైదులు సూరిబాబుకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం పోరాడుతానని అన్నారు.

గడ్డివాము దగ్ధం

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురం గ్రామంలో కాసాని వెంకన్న ఇంటి వెంట గడ్డివాముకు శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో 500 మోపుల గడ్డి దగ్ధమైంది. సకాలంలో కోదాడ అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పడంతో మంటలు చుట్టుపక్కలకు వ్యాపించకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంతో దాదాపు రూ.50 వేలు నష్టం జరిగినట్లు బాధితుడు వెంకన్న తెలిపాడు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో శనివారం కొదండరామాపురం సర్పంచ్ దేవరకొండ రమేష్, న్యాయవాదులు సీతరామరాజు, పవన్, వ్యాపారవేత్త సాయిబాబా భాగ్యలక్ష్మి దంపతులు మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, సూర్యారెడ్డి, నాగరాజు ఉన్నారు.

మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ఇందిర

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా ఎన్నికల అధికారి ఇందిర సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహకార సంఘం అధ్యక్షుడిగా జాన్ షరీఫ్, ఉపాధ్యక్షుడిగా ఫేక్ మీరా, ప్రధాన కార్యదర్శిగా షేక్.జానీ, కార్యవర్గ సభ్యులుగా కట్ట వీరయ్య, వెంకటయ్య, నబీ, సబ్, పుత్రుల సాబ్, పకీర్‌ను ఎన్నుకున్నారు.

పీఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలల తనిఖీ

హుజూర్‌నగర్ : కంప్యూటర్ విద్య అందించడానికి పీఎం శ్రీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని మండల స్థాయి తనిఖీ బృందం సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్ శ్రీనివాసరెడ్డి, సహాయకులు వి.రామకృష్ణ అన్నారు. ప్రధానమంత్రి స్కూల్ రైజింగ్ ఇన్ ఇండియా (పీఎం శ్రీ) పథకానికి ఎంపికైన పట్టణంలోని పాఠశాలలను శనివారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను కేటాయిస్తూ పాఠశాలలను ఆధునికరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనర్హులను తొలగించాలి

హుజూర్‌నగర్ : ఆసరా పెన్షన్ లబ్ధిదారులలో అనర్హులను తొలగించాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు జనిగ సందీప్ శనివారం మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన జాబితాను అధికారులకు అందించినట్లు చెప్పారు.

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి



గరిడేపల్లి : జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



నడిగూడెం : విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి

గరిడేపల్లి : విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని గరిడేపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ల ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లిష్ భాషలో స్పెల్లింగ్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ విభాగాల్లో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులు వి.శ్రావ్య, హంసిని, యామిని, దీపికలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో కేవీ సత్యనారాయణ, జి. సత్యనారాయణ, వనం వెంకటేశ్వర్లు, సైదమ్మ, రవీందర్ రెడ్డి, రాజమహేందర్, బుచ్చిరెడ్డి, సాయిలు, భాగ్యక్ష్మి తదితరులున్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు జెట్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత ఇంగ్లిష్ డిక్షనరీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ ఉపాధ్యాయుల అసోసియేషన్ మండల కన్వీనర్ యలమర్తి శౌరి, కోకన్వీనర్ కత్తి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం శోభన్‌బాబు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు యువత జీవనశైలిలో భాగం కావాలి

పాలకవీడు : క్రీడలు యువత జీవనశైలిలో భాగం కావాలని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. శనివారం మండలంలోని కల్మేట్‌తండా గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్‌కు అవసరమైన కిట్లతో పాటు ప్రథమ బహుమతి రూ.21 వేలను ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ పరిశ్రమ జీఎం నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ విజయ వెంకటి, మధునాయక్, ఓజో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నరసయ్యకు సీపీఎం నాయకుల నివాళి

గరిడేపల్లి : మండలంలోని వెలిదండలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, సీపీఎం సీనియర్ నాయకుడు యానాల నరసయ్య 6వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, షేక్ యాకుబ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం, సీపీఎం పార్టీ నిర్మాణంలో నర్సయ్య కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ములకలపల్లి రాములు, రాచమల్ల రామస్వామి, సైదులు, యానాల సోమయ్య, మహబూబ్, దోసపాటి భిక్షం, అర్జున్, మట్టయ్య, వెంకటేశ్వర్లు, సుశీల తదితరులు ఉన్నారు.

కనుల పండువగా స్వామివారి కల్యాణం



రంగని గుడిలో కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని అనంతగిరి రోడ్డులో ఉన్న స్వయంభు శ్రీ గుంటి రఘునాథ స్వామి దేవాలయంలో శనివారం పునర్వసు నక్షత్రంలో స్వామివారి ఉత్సవమూర్తులకు కల్యాణాన్ని వేద పండితులు కనులపండువగా నిర్వహించారు. అనంతరం మంత్రపుష్ప నీరాజనం గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా గుడుగుంట్ల సాయి అరుణ్, వాసవీల పెండ్లి రోజు సందర్భంగా వెంపటి రామాంజనేయులు, రమాదేవిలు స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్, ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య దంపతులు, డాక్టర్ దీప్తి, కొత్తమాసు రవికిరణ్, తనయ్, గుడుగుంట్ల సాయి అరుణ్, వాసవీ, చిల్లంచర్ల ఉమేష్, నాగవాసవి, ఉమారాణి, భాస్కర్, కందిబండ శ్రీనివాసరావు, బండారు హనుమతరావు, హైమావతి, వేద పండితులు నల్లాన్‌చక్రవర్తుల రాఘవాచార్యులు, శ్రీభాష్యం లక్ష్మణస్వామి, పాల్గొన్నారు.

రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలో ప్రభుత్వం రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేయాలని డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కోరారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నపూర్ణ భోజన పథకాన్ని హుజూర్‌నగర్‌లో అమలు చేసి పేదల కడుపు నింపాలన్నారు.